# 5

## విజయవంతమైన మీ వివాహానికి ...

# మీ సహజీవి (భార్య/భర్త) యొక్క అవసరములు తీర్చుడి

మీరు వివాహము చేసుకొనిన తరువాత మీరు మీ ఒంటరి జీవితమును విడిచిపెడతారు. మీ జీవితములో మిగిలిన కాలమంత మీరు ఇంకొక వ్యక్తికి ముడివేయబడుదురు. దాని యొక్క అర్థమేమనగా, మీరు ఆ వ్యక్తి యొక్క క్షేమ బాధ్యతను స్వీకరిస్తున్నారు.[1] వివాహమంటే కేవలము నీ వ్యక్తిగత అవసరాలను తీర్చుకొనుటయే కాదు కానీ మీ భాగస్వామి యొక్క అవసరాలను కూడా తీర్చుట.

వాస్తవానికి, మీ సహజీవి యొక్క అవసరాలను తీర్చుకొనుటయనేదే ప్రేమలోని మాధుర్యము. బైబిల్ నందు చెప్పబడిన ప్రేమ చొప్పున మీరు ఎవరినైన ఒకరిని నిజముగా ప్రేమించినప్పుడు, మీ ప్రాథమిక చింతయనేది ఆ వ్యక్తిని గూర్చియై ఉంటుంది. మీరు మీ భార్యనుగాని, భర్తనుగాని క్రైస్తవ ప్రేమతో ప్రేమించినప్పుడు అన్నిటికంటే ఎక్కువగా మీ భార్య యొక్క అవసరాలను గానీ భర్త యొక్క అవసరాలను తీర్చుకొనుటయే ప్రాముఖ్యమైనదిగా ఎంచుదువు.

అయితే నీ సహజీవి కలిగియున్న అవసరాలేమిటి?[2]

### భౌతిక అవసరాలు

వాస్తవానికి, మీ సహజీవి కూడ అనేకమైన భౌతిక అవసరాలను కలిగియుండును. మీ ఇరువురికి తిండి, బట్ట మరియు ఉండటానికి చోటు కావాలి. క్రొత్త నిబంధనలో కుటుంబము యొక్క భౌతిక అవసరాలను తీర్చడానికి భర్తకు కొన్ని ప్రత్యేక బాధ్యతలు ఇవ్వబడ్డాయి . 5:8). ఆయన తన బాధ్యతలను ఖచ్చితముగా తీవ్రమైనవిగా పరిగణించాలి. ఆయన సోమరివాడు కాకూడదు, లేదా కావాలని పనిచేయనివాడుగా లేదా తన యొక్క కర్తవ్యమును విడిచి పెట్టకూడదు. కొన్నిసార్లు కుటుంబము యొక్క శ్రేయస్సు కొరకు అతను తన యొక్క సొంతకలలను కొన్నింటిని వాయిదా వేసుకోవలసిన అవసరముంటుంది. భార్య గృహమును పరిపాలించే బాధ్యతను కలిగియుంది (1 తిమోతి 5:14; తీతుకు 2:5).అంటే ఇంటిని చక్క పెట్టుకొను బాధ్యతలను నెరవేర్చును, ఈ విధముగా కుటుంబమము యొక్క భౌతికమైన మానసిక శ్రేయస్సు కొరకు తనవంతు పని తాను చేయు బాధ్యత ఇవ్వబడింది. దీనికి అధనముగా ఇరువురు ఒకరి యొక్క ఆరోగ్యమును గూర్చి మరొకరు చింతన కలిగినవారై యుండవలెను. భార్య యొక్క అనారోగ్యము పట్ల భర్త తన అనారోగ్యము కంటే ఎక్కువ చింతన కలిగివుండవలెను. ఆమె అనారోగ్యమును భర్త తన యొక్క అనారోగ్యముగా పరిగణించవలెను. ప్రతి ఒక్కరు భౌతికంగా ఒకరి యెడల ఒకరు జాగ్రత వహించవలసినవారై యున్నారు.

వివాహములో తప్పక తీర్చబడు భౌతిక అవసరాలేవనగా లైంగీక అవసరాలు.

వివాహములేని ఇరువురు భాగస్వాములు తమ యొక్క లైంగీక అవసరాలు తృప్తిపరచుకొను బాధ్యతను అంగీకరించవలసినవారై యున్నారు (1 కొరింథీయులకు 7:3–5).

## సామాజిక అవసరాలు

దీనికి అదనముగా, వివాహములో భాగస్వాములైన ఇరువురు ఇతరులచే తీర్చబడుచు సహాయపడవలసిన కొన్ని సామాజిక అవసరాలను కలిగియున్నారు. తమకు సహకరించు మరియు ప్రోత్సహించు తోటి సమస్యల యొక్క సామాజక వ్యవస్థలో భాగస్వాములవడానికి ప్రతివానికి సహకార్యము మరియు స్నేహము కావలెను.

భార్యభర్తలు ఇరువురు ఒకరికొకరు మంచి స్నేహితులుగా మరియు సన్నిహితమైనవారుగా మెళగవచ్చును. పురుషుడు ఒంటరిగా ఉండకూడదని దేవుడు స్త్రీని నిర్మించెను. అయినప్పటికి ఒకని యొక్క భాగస్వామితో తన స్నేహము ప్రతి సామాజిక అవసరాన్ని తీర్చలేక పోవచ్చు.[3] స్త్రీ ఇంకొంతమంది స్త్రీల యొక్క సహవాసమును కోరుకొనవచ్చును. ఒక పురుషుడు అప్పుడప్పుడు వేటకు వెళ్ళటానికి లేదా ఇతరులతో తన అవసరాలను మరియు ఆసక్తిని పంచుకొనుటకు కొన్ని సార్లు తన తోటి పురుషులలో ఉండాలనుకోవచ్చు. భార్యభర్తలు తప్పక తమ అవసరాలను గుర్తించాలి మరియు జీవితములో సమానమైన భాధ్యతలు కలిగిన ఇతరులతో భార్యగానీ భర్తగానీ సమయాన్ని గడపాలనుకొన్నప్పుడు తిరస్కరించబడినట్లు అనుకొనరాదు భార్యగానీ భర్తగానీ ఆ అవసరాలను తీర్చుకొనుటకు ఒకరికొకరు ప్రోత్సహించుకోవాలి లేదా అనుమతించుకోవాలి కానీ వాస్తవానికి భార్యభర్తల మధ్య ఎవరును ఎప్పుడును రాలేదు. ఒకరి యొక్క ప్రేమ మరియు సమయానికి సహజీవి ఎల్లప్పుడు ప్రాధాన్యత ఇవ్వవలెను.

## మానసిక అవసరములు

ఇంకా భార్యభర్తలు ఒకరి యొక్క మానసిక అవసరాలను ఇంకొకరం పరిగణలోనికి తీసుకొనవలెను.

### స్త్రీ పురుషుడు పంచుకొనవలసిన అవసరాలు

స్త్రీ పురుషులు ఇరువురు సమాన మానసిక అవసరాలను కలిగియున్నారు, కానీ వారి యొక్క అవసరాలు ఒకే రీతిగా తీర్చబడకపోవచ్చు. ఇద్దరును ప్రేమించబడాలి అభినందించబడాలి, మరియు ఇద్దరును విలువను పొందవలసినవారై యున్నారు. తాము సమాజానికి మరియు కుటుంబమునకు తమ వంతు విలువైన సహాయాన్ని అందించుచున్నామని నమ్ముటకు భార్యభర్తలు ఇరువురు ఒకరునొకరు అవసరమైనవారుగాను మరియు అర్హత కలిగినయున్న వారుగాను చూచుకొనవలెను. సమస్త ప్రజలు తమ జీవితములు విలువైనవని తెలుసుకొనుటకు మరియు కావలసివవాటిని సాధించుటద్వారా వారు చేయవలసినదంతా చేయవలెను. తద్వారా వారి జీవితం అర్థవంతమైనదని గ్రహించెదరు తమకు సాంఘిక గుర్తింపును దయ చేయుటకు సహకరించునట్లుగా స్త్రీ పురుషులు ఇరువురును కుటుంబము, సంఘము, క్లబ్ లేదా పనిచేసే వారితో మరియు పరసంబందమైన సంస్థలలో సాంస్కృతిక లేదా జాతీయ సంస్థలలో విలువైన సభ్యులుగా ఉండవలసినవారై వున్నారు. తక్కువవారైనను మరియు ఎక్కువవారైనను సరే ప్రతి ఒక్కరు కూడా హోదాను కలిగియుండుటకు అనుమతించబడాలి

మరియు భవిష్యత్‌ను గూర్చిన భద్రతా భావమును కలిగియుండాలి.

ఏది ఏమైనప్పటికి, స్త్రీ పురుషులు ఇరువురు భిన్నమైనవారు కాబట్టి వివాహములో ఇరువురును ఒకరి యొక్క భావాలయెడల ఒకరు సున్నితమైనవారుగా ఉండవలెను. మిమ్ములను మీరు మీ భాగస్వామి స్థానములో ఊహించుకొనుటకు ప్రయత్నించండి. "దీనిని గూర్చి సహజీవి ఎలా ఊహించుచున్నది?" అనే ప్రశ్నను అడుగవలెను.

ఉదాహరణకు సాదారణంగా పురుషుడు తను చేస్తున్న పనిని బట్టి తన ఆత్మభిమానాన్ని పొందుతాడు, ఒక వేళ ఆ మనుష్యుని పని చెడ్డదైనను, లేదా తన ఉద్యోగము కోల్పోయినా అతను నిరుత్సాహపడి తనకు తాను విలువలేనివానిగా భావించుకొనవచ్చును (అటువంట ప్పుడు అతనితో జీవించుట దుఃఖకరముగా మారును). అటువంటి సమయంలో తన భార్య అర్థము చేసుకొనునదిగా మరియు ప్రోత్సహించవలసినదిగా ఉండవలసినదై యున్నది.

ఇంకొకవైపు తన పిల్లలందరు పెద్దవారైనప్పుడు ఒక స్త్రీ తాను "ఒట్టి గూడుగా" మారును అని అనుకొనవచ్చును. తన భర్త ఆమె యొక్క అవసరాలేమిటో తెలుసుకొని వాటిని సమకూర్చవలెను. భార్య తాను అభినందించబడినదై తెలుసుకొనునట్లు భర్త చేయవలెను మరియు ఆమె ప్రస్తుతము చేయుచున్న దాని ప్రాముఖ్యతను చూచునట్లు చేయవలెను.

భర్త భార్యయొక్క అవసరముల పట్ల సున్నితముగా వ్యవహరించవలెను. పురుషులు తమ భార్య ఎలా ఆలోచించుచున్నదో తెలుసుకోలేనివారని ప్రసిద్ధికెక్కారు. పురుషులు కేవలము వాస్తవాలను గూర్చి మాత్రమే ఆలోచించడానికి మొగ్గుచూపుతూ తమ భార్యల యొక్క ఆలోచనలు భావాలపట్ల వారి యొక్క దృష్టిని నిర్లక్ష్య భావముతో చూస్తారు. అయితే *భావాలే వాస్తవాలని* పురుషులు అర్థము చేసుకొనవలసిన వారైయున్నారు. ఇతర *వాస్తవాలైనప్పటికిని,* భార్యలు కూడా ఒక ప్రత్యేకమైన విధానంలో ఆలోచిస్తారు, భావాలను కలిగియుంటారనేది వాస్తవము. ఆమె *వాస్తవాలుగా పరిగణించేవాటికంటే* కూడా *భావాలు, ఆలోచనలు, ఆమె సంతోషానికి, వివాహము యొక్క మేలు కొరకు ప్రాముఖ్యమైనవి.* ఎంత కష్టమైనప్పటికి క్రైస్తవుడైన భర్త తన భార్య యొక్క భావోద్వేగాలకు ప్రతిస్పందించుట నేర్చుకొనవలెను. పురుషుడు తన భార్యను సంతోషపరచడానికి అలాగే స్త్రీ తన భర్తను సంతోషపరచడానికి తన శక్తి మేరకు ప్రయత్నించవలెను.

## స్త్రీ పురుషుల ప్రత్యేకమైన అవసరాలు

భార్యభర్తలు ఇరువురు ఇతరులచే సమకూర్చబడవలసిన కొన్ని అదనపు అవసరాలను కలిగియుంటారు. జేమ్స్ బెయర్డ్ ఒక్లహోమా క్రిష్టియన్ కాలేజ్ ప్రసిడెంట్‌గా ఉన్నప్పుడు సిడ్ని ఆస్ట్రేలియాలో ఒక చర్చిలో వివాహమును గూర్చి మాట్లాడాడు. ఆలోచనలు మరియు వివరణలు నివేదికలు కూడా స్త్రీలు అన్నింటికంటే ఎక్కువగాను ప్రేమించబడాలని పురుషులు అన్నింటికంటే పైగా గౌరవించబడాలనే చూపుతూన్నాయి అని ఆయన తెలియజేశాడు. అలా చెప్పుకుంటూ ఆ రెండు ప్రధాన అవసరాలను బైబిల్ సమకూర్చుతుందని చెప్పాడు. పురుషులు తన భార్యలకు ఏమివ్వాలని బైబిల్ కోరుతుంది? "ప్రేమ"ను ఇవ్వాలని కోరుతుంది. ఎఫెసీయులకు 5:25, "పురుషులారా, మీరును మీ భార్యలను ప్రేమించుడి. అటువలె క్రీస్తుకూడ సంఘమును ప్రేమించి అది కళంకమైనను ముడతయైనను అట్టిది మరి ఏదైనను లేక, పరిశుద్ధమైనదిగాను నిర్దోషమైనదిగాను మహిమగల సంఘము

గాను ఆయన తన యెదుట దానిని నిలువబెట్టుకొనవలెనని వాక్యముతో ఉదకస్నానము చేత దానికొరకు తన్నుతాను అప్పగించుకొనెను” అని చెప్పుచున్నది. స్త్రీలు తమ భర్తలకు ఏమి ఇవ్వాలని బైబిల్ కోరుకుంటుంది? విధేయత లేదా గౌరవము (ఎఫెసీయులకు 5:22-24 చూడు). ఇంకొక వైపు భార్యభర్తలు ఒకరి యెడల ఇంకొకరు బైబిల్ కోరిన ప్రకారము వ్యవహరించినట్టతే వారు ఒకరికొకరు ముఖ్యమైన అవసరాలను తీర్చుకుంటారు.[4]

*స్త్రీకి ప్రేమ యొక్క అవసరము.* పురుషుడు తన భార్య కొరకు ఎల్లప్పుడు మేలైనది అన్వేశించునటువంటి నిస్వార్థపూరితమైన ప్రేమతో ప్రేమించవలెను. బహుశా అతను ఆమెను ప్రేమించుట ఎంత ప్రాముఖ్యమైనదో అట్లే తన ప్రేమను మాటలలో మరియు క్రియలలో వ్యక్తపరుచుట కూడా అంతే ప్రాముఖ్యమైనది. *భార్య ప్రేమించబడుటయే కాదుకానీ తను ప్రేమించబడినానని భావించవలెను.*

*పురుషునికి గౌరవము యొక్క అవసరము.* స్త్రీ తన భర్తను గౌరవించవలసినదై యున్నది. పురుషుడు కూడా తను ప్రేమించబడుచున్నాననే భావించవలెను. అన్నింటికంటే, ఎక్కువగా ఆయన నిజమైన వ్యక్తి అని గౌరవానికి, సన్మానానికి, అర్హుడని తెలుసుకొనవలెను. అయితే ఒక విషయాన్ని బట్టి చూస్తే పురుషుడు వివాహము చేసుకున్నాడు కాబట్టి భర్తతో శౌర్యముతో కూడిన ప్రవర్తనను విడిచిపెట్టాలని కోరుకొనక అతనిని ఒక పురుషునిగా ఉండుటకు అనుమానిస్తు ఆయన యొక్క అవసరాన్ని తీర్చవచ్చు. దీనికి అదనముగా గృహములో భర్త యొక్క నాయకత్వమును అంగీకారమును తెలుపుతూ ఆమె అతనిని గౌరవించవచ్చు. ఏ విధముగానైతే పురుషుడు ప్రేమతో భార్యయొక్క అవసరాన్ని తృప్తిపరుచుటద్వారా ప్రయోజనాలను పొందుచున్నాడో భర్త యెడలను ప్రేమతోను గౌరవముతోను ప్రవర్తించినట్టయితే తన భర్త తన యెడల ఔదార్యముగా వ్యవహరిస్తాడని స్త్రీ తెలుసుకొనవలెను.

## ఆత్మీయ అవసరాలు

అదనముగా భార్యభర్తలు ఒకరికొకరు సమకూర్చుకొనుటకు సహకరించుకొనునట్లుగా కొన్ని ఆత్మీయ అవసరాలను కూడా కలిగియున్నారు. అయితే అన్నిటికంటే ఎక్కువగా వారు రక్షించబడాలి తమ పాపములు క్షమించబడాలి. మరియు పరలోకానికి వెళ్ళాలి. తమ పరలోకపు ప్రయాణములో వారు మంచి ఉత్సాహవంతమైన సంఘసభ్యులై యుండవలెను. సంఘములో వారు ఒకరికొకరు చెందినవారమనే భావము గుర్తింపును తాము ఒక విలువైన దానిలో చేర్చబడియున్నామనే అనుభవమును పొందగలరు.

భార్యభర్తలు ఇరువురు ఒకరికొకరు ఆత్మీయంగా బలపరుచుకోవడానికి ప్రయత్నించవలెను. ఒకరు లేదా మరొకరు క్రైస్తవులు కాకుంటే తన యొక్క సహజీవి మారుమనస్సుపొందాలనేదే క్రైస్తవులైన భార్యకు గానీ భర్తకు గానీ ఉండవలసిన ఏకైక అతి ప్రియమైన ఆశ. అటువంటి ముగింపు కొరకు క్రైస్తవులు పనిచేయవలెను మరియు ప్రార్థించవలెను. ఒక వేళ భార్యభర్తలు ఇరువురు క్రైస్తవులైయుంటే అప్పుడు ప్రభువు యొక్క సైన్యములో “స్థిరముగా” నిలుచుచూ ఒకరికొకరు ప్రోత్సహించుకొందురు. ఇరువురును ఓపికతో ప్రేమతో క్షమించుకొనే గుణముతో క్రైస్తవ విలువలను వృద్ధిచేసుకొనునట్లు సహకరించుకొందురు. ప్రతి ఒక్కరు తమ తలాంతులను ప్రభువు కొరకు ఉపయోగించునట్లు

ఒకరినొకరు ప్రోత్సహించుకుంటారు. ఆమె అతనికి బోధించుటలో లేదా ఉపదేశించుటలో లేదా తన తలాంతులను – అనగా పుస్తకములను క్రమములో ఉంచుట, వడ్రంగి పనిని దేనినైనా దేవుని సేవలో ఉపయోగించులాగున ప్రోత్సహించవలెను. పెద్దలు, పరిచారకుల యొక్క యోగ్యతను అధ్యయనము చేయుటలో ఆమె అతనికి సహకరించవచ్చు. ఆమె ఇంకను, ఆతిథ్యమిస్తు ప్రజలను తన ఇంటికి ఆహ్వానించునట్లుగా భర్తను ప్రోత్సహించుటలో సహకరించవచ్చు. అతను ఆమెను స్త్రీలకు భోధించునట్లుగా లేదా తన తలాంతులను అనగా అది ఇంటిని చక్కబెట్టు సామర్థ్యమును, పనికి సంబంధించిన నైపుణ్యతను లేదా ఏదైన విద్యలో సాధించినవాటిని దేవుని రాజ్యములో ఉపయోగించులాగున ఆమెను అర్థించవచ్చును.

భార్యభర్తలు ఇరువురు ఒకరికొకరి ఆత్మీయ అవసరాలు ఇంకొకరు సమకూర్చుకొన్నట్లయితే ఈ లోకములో సంతోషముతో నిండిన ఆనందభరితమైన జీవితమునే కాక దీని తరువాత గృహమైన పరలోకములో కూడా సంతోషముతో నిండిన జీవితమును బహుమానంగా పొందుదురు. వారు ఇరువురు గొప్ప కుటుంబ కలయికలో అనగా అన్ని వయస్కుల పరిశుద్ధులు ఒకరితో ఒకరు మరియు తండ్రితో కలయు గొప్ప కలయిక కొరకైన ఆహ్వానము కొరకు ఎదురు చూస్తుండెదరు.

## ముగింపు

ఆత్మీయ పునాదిపై నిర్మించబడిన గృహములో ప్రేమయనేది భార్యభర్తల వ్యవహార శైలిని నిర్ణయించగల నియమము. భార్యభర్తలు నిస్వార్థముగా ఒకరి యొక్క అవసరాలు ఒకరు సమకూర్చుకొనుటలో ప్రేమయనేది సాక్షిగా నుండును. భౌతికముగా, సాంఘీకముగా, మాసికముగా, మరియు ఆత్మీయంగా ఇలా అన్ని ప్రాంతాలలో గల అవసరాలు సమకూర్చబడాలి. భాగస్వాములో ప్రతి ఒక్కరు ఇంకొకరి అవసరాలు సమకూర్చుడానికి శాయశక్తులా ప్రయత్నించినట్టయితే గృహమనేది సంతోషముగా నుండును. దాని యొక్క కాపురస్తులు సంతృప్తిని సిద్ధింపబడుట కనుగొందురు మరియు వివాహము చిరకాలము నిలుచును.

---

సూచనలు

[1]అటువంటి బాధ్యతను అంగీకరించుటకు ఇష్టపడినవాడు వివాహానికి సంసిద్ధముగా ఉండడు. [2]మనస్తత్వనిపుణులు మానవ అవసరాలను అనేక విధాలుగా విభజించారు. మానవుడు జీవసంబంధమైన అవసరాలు, భద్రతా అనుసరించి బంధాలు మరియు అనుబంధాల యొక్క అవసరము, విలువ, వ్యక్తిగత స్పష్టత, మొదలగునవి అవసరములను కలిగియున్నాడని అబ్రహామ్ మాస్‌లొవ్ చెప్పాడు. (Philip G. Zimbardo, Ann L. Weber, Robert L. Johnson, *Psychology-Core Concepts,* 4th ed. [New York: Allyn and Bacon, 2003], 359-60.) ఈ పాఠం మానవ అవసరతలను వేఏ రూపంలో అమర్చుతుంది. [3]స్త్రీ పురుషులైన క్రైస్తవులు కలిసియుండటానికి దేవుడు సంఘమును ఏర్పాటు చేశాడు అనే వాస్తవము కేవలము వివాహము ద్వారానే సాంఘీక అవసరాలన్ని తీర్చబడాలని దేవుడు కోరుకొనలేదని సూచించుచున్నది. 4జేమ్స్ బెయర్డ్ యొక్క ప్రసంగమాళిక బ్లాక్ టౌన్ సిడ్ని, ఆస్ట్రేలియా నందు ఏప్రిల్ 25–26 1974లో ప్రసంగించబడ్డాయి.